క్లుప్తంగా

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



డీఎం మైనోద్దీన్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎన్ఎంయూఏ నాయకులు

కదిరి అర్బన్: కదిరి ఆర్టీసీ డిపో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు డీఎం మైనోద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయాలన్నారు. అలాగే అక్రమ చార్జీషీట్లు, డెబిట్లు ఇచ్చి ఉద్యోగులను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారన్నారు. లీవుల మంజూరు, బస్సుల మెయింటెనెన్స్, సిక్‌లకు జీతాలు, గ్యారేజీ పనిముట్లు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎన్ఎంయూఏ నాయకులు ఎన్వీ రమణ, బైరిశెట్టి, ఓబులేసు, అజీజ్, అక్రం, రవికుమార్, అశ్వర్థనారాయణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

తనకల్లు: మండలంలోని కొక్కంటిక్రాస్ చెక్‌పోస్టు సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు... ధర్మవరానికి చెందిన వెంకటస్వామి సమోసాల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే బైక్‌పై కొక్కంటిక్రాస్‌కు వచ్చిన అతడిని చెక్‌పోస్టు వద్ద ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో అతడి ముఖం, తలకు బలమైన గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వందేమాతరం టీం తమ ఉచిత అంబులెన్స్‌లో క్షతగాత్రున్ని తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బీసీ కులగణన హర్షణీయం



ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నామాల శంకరయ్య పేర్కొన్నారు. పట్టణంలోని కాలేజి సర్కిల్ వద్ద గురువారం దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం శంకరయ్య మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్‌రావు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. బీసీల కుల గణనకు మోదీ ప్రభుత్వం మొగ్గు చూపడం సంతోషకరమన్నారు. బీసీ కుల గణనతో ఏ కులాలు ఎంత శాతం ఉన్నారో తెలియడంతోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డె తిరుపతయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మర వెంకటరమణ, పట్టణాధ్యక్షుడు బండి వెంకటేష్, డైరెక్టర్లు బీసీ మల్లన్న, రజక నరసింహులు, అన్నం లక్ష్మీనారాయణ, నాయకులు పి.శంకరయ్య, పల్లపు వెంకట్రాముడు, బాలాజి, తేజ్, నిషార్ పాల్గొన్నారు.

కర్బూజ పంట ధ్వంసం

మడకశిరరూరల్: ఆమిదాలగొంది గ్రామ సమీపంలో కర్బూజ పంటను ఎలుగుబంట్లు ధ్వంసం చేశాయి. బాధిత రైతు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రైతు నాగభూషణరెడ్డి బోరుబావి కింద కర్బూజ పంట సాగు చేశాడు. బుధవారం రాత్రి ఎలుగుబంట్లు పొలంలోకి ప్రవేశించి కాయలు కొరికేయడంతోపాటు పంటను మొత్తం ధ్వంసం చేశాయి. ఘటనలో దాదాపు రూ.40 వేలు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

గ్రాసం కరువు.. పోషణ బరువు

- కొండెక్కిన పశుగ్రాసం ధరలు
- గ్రామాల్లో భారంగా పశుపోషణ
- పాల దిగుబడిపై ప్రభావం
- వేరుశనగ పొట్టు, వరిగడ్డికి పెరిగిన డిమాండ్



వరిగడ్డిని ట్రాక్టర్‌తో తీసుకెళుతున్న పాడిరైతు



పచ్చిగడ్డిని కోసుకొని ద్విచక్ర వాహనంతో తీసుకెళుతున్న పాడిరైతు

చెన్నేకొత్తపల్లి: మండల వ్యాప్తంగా పశుగ్రాసం కొరత ఏర్పడింది. పాడి పశువులను పోషించే రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం పశుగ్రాసం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పాడి పశువుల పోషణ రైతులకు మోయలేని భారంగా తయారైంది. వర్షాభావంతో మండల వ్యాప్తంగా పంటలు పండక, పెట్టుబడులు అధికం కావడంతో రైతులు వ్యవసాయాన్ని వదిలి పాడి పోషణ వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే ప్రభుత్వం పాడి రైతులకు ఎలాంటి సహకారం అందించడం లేదు. సబ్సిడీపై పశుగ్రాసం అందించడంలో విఫలమైంది. పశుగ్రాసం సమకూర్చుకునేందుకు రైతులు నానాతంటాలు పడుతున్నారు. పాడి పశువులకు ఎండు మేతతో పాటు పచ్చిమేత అందిస్తే పాల ఉత్పత్తి శాతం పెరుగుతుంది. పశుగ్రాసం సక్రమంగా అందకపోతే పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తీవ్రంగా తగ్గిపోతుంది. వర్షాభావంతో పచ్చగడ్డిని వెతికినా కనుచూపు మేరలో కనిపించడం లేదు. బోర్ల కింద పంటలు సాగు చేసిన వారు పంట పొలాల్లోకి రానివ్వకపోవడంతో రైతన్నల కష్టాలు వర్ణనాతీతం.

ట్రాక్టర్ గడి రూ.10 నుంచి రూ.15 వేలు

గత ఐదేళ్లలో పాడి పశువులకు పశుగ్రాసం కొరత రాలేదు. వర్షాలు పుష్కలంగా కురవడంతో పచ్చిమేత లభించేది. దీంతో పాడి పశువుల్లో పాల ఉత్పత్తి ఆశించిన దానికన్నా అధికంగానే ఉండేది. అయితే ఈ ఏడాది పశువులకు గ్రాసం దొరకక ఆకలితో అలమటిస్తున్నాయి. బోరుబావుల్లో భూగర్భ జలాలు అడుగంటడంతో పంటలు అంతంత మాత్రమే సాగు చేసుకున్నారు. అంతే కాక కొండలు, గుట్టల్లో ఉండే ఎండుగడ్డి అగ్నికి కాలి బూడిదైపోతోంది. దీంతో పాడి రైతులు పశుగ్రాసాన్ని ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసుకుంటున్నారు. ట్రాక్టర్ వేరుశనగ కట్టె రూ.20 నుంచి 25 వేలు పలుకుతున్నా దొరకడం లేదు. వరిగడ్డి ట్రాక్టర్ రూ.10 నుంచి 15 వేలు పలుకుతోంది. వర్షాభావం కారణంగా పశుగ్రాసానికి డిమాండ్ నెలకొంది. పశుగ్రాసం ధరలు పెరిగిపోయాయి. దూర ప్రాంతాలకు వెళ్లి గడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్లలో రవాణా చేసుకోవాల్సి వస్తోంది. రవాణా చార్జీలు అదనంగా చెల్లించాల్సి వస్తోందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పశుపోషణ భారం



ప్రస్తుతం పశుగ్రాసం లేదు. వర్షాలు కురిస్తే పశువులకు పచ్చ గడ్డి లభిస్తుంది. పశువులను బయట ప్రాంతాలను తీసుకెళ్లినా ఎక్కడా ఎండుగడ్డి కూడా కనిపించడం లేదు. పశువులకు మేతకోసం అల్లాడిపోతున్నాయి. ఇప్పటి పరిస్థితుల్లో పాడి పశువుల పోషణ కష్టమే. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై గ్రాసం అందజేయాలి.

– ఆదినారాయణ, పాడి రైతు, దామాజిపల్లి

సబ్సిడీ ధరకు అందించాలి



ప్రస్తుతం గ్రామాల్లో పశువులకు గడ్డి లేక పాడి రైతులు చాలా అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురవక అటవీ ప్రాంతాల్లో గడ్డి లభించడం లేదు. పశుగ్రాసం కొనుగోలు చేసి పశువుల పోషణ చేయలాంటే చాలా కష్టంగా ఉంది. ప్రభుత్వం తక్కువ ధరకు పశుగ్రాసం అందించి ఆదుకోవాలి.

– లింగన్న, చెన్నేకొత్తపల్లి మండలం

ఘనంగా పర్తిసాయి సేవాదళ్ వార్షికోత్సవం



రొద్దంలో శ్రీసత్యసాయి చిత్రపటం ఊరేగిస్తున్న భక్తులు

రొద్దం: మండల కేంద్రంలోని పర్తిసాయి సేవాదళ్ ద్వితీయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం రొద్దం సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి భజన మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. నగర కీర్తన, వక్తల సందేశం, బాలవికాస్ గ్రూప్–1 సర్టిఫికెట్ల పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు, నిరుపేదలకు దుస్తుల పంపిణీ చేశారు. భక్తి గీతాలు ఆలపిస్తూ భజన బృందాల చేత భజనలు చేపట్టారు. సాయంత్రం సత్యసాయి చిత్రపటం పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణమూర్తి, సమితి కన్వీనర్లు, భజన మండలి కన్వీనర్లు, భక్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



బాధిత మహిళకు నగదు ఇస్తున్న పురుషోత్తంరెడ్డి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని రాజశేఖర్‌రెడ్డి కాలనీలో గుండె పోటుతో మృతి చెందిన చేనేత కార్మికుడు అశ్వర్థ నారాయణ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డి ఆర్థికసాయం అందించారు. గురువారం ఆయన రాజశేఖర్‌రెడ్డికాలనీలో మృతుని ఇంటికి వెళ్లి రూ.10 వేల నగదు అందజేశారు.

కార్మికుల సేవలు ప్రశంసనీయం

హిందూపురం అర్బన్: ప్రజా సంక్షేమం కోసం వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికుల సేవలు ప్రశంసనీయమని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఇందిరా పార్క్‌లో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ఎన్నో చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. కార్మిక నాయకులు చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను అదనపు జిల్లా జడ్జి సన్మానించారు. కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, జడ్పీ శ్రీనివాసులు, ప్రభుత్వ న్యాయవాదులు శ్రీనివాసరెడ్డి, నాగరాజురెడ్డి, సిద్ధూ, సుదర్శన్, కళావతి, సంతోషికుమారి, సతీష్, ఉదయ్ సింహారెడ్డి, ఈశ్వరప్ప, అబ్దుల్లా, సందీప్, రసూల్‌బీ, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యేను కలిసిన ఐటీ వింగ్ అధ్యక్షుడు కొండారెడ్డి, నాయకులు

పుట్టపర్తి టౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలసికట్టుగా పని చేద్దామని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఐటీ, ఎస్సీ సెల్ నూతన అధ్యక్షులు కొండారెడ్డి, ఆసాది గంగిశెట్టి మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సత్యసాయిబాబా చిత్రపటాన్ని బహూకరించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుబంధాల సంఘాల అధ్యక్షులను నియమించారన్నారు. పార్టీ మనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యేను కలసిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ తిప్పన్న, కొత్తచెరువు మండల కన్వీనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఫొటోసాయి, నాయకులు ఎస్టీడీ నరసింహులు, రామయ్య, మనోహర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



శంకరప్ప మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన వారు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గురువారం మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. పెడపల్లిలో మృతి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు శంకరప్ప(82), చాకలి నారాయణప్ప(72) కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. జగరాజుపల్లిలో విశ్రాంత ఎంపీడీఓ, వైఎస్సార్ సీనియర్ నేత సూర్యనారాయణరెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. చెర్లోపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన చెన్నకేశవులు ఇంటకి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామంలో టీడీపీ కార్యకర్తల దాడుల్లో గాయపడిన జయకృష్ణ, హరికృష్ణకు ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ హనుమంతరెడ్డి, పుట్టపర్తి మండల, పట్టణ కన్వీనర్లు ఈశ్వరయ్య, రవినాయక్, తిరుపాల్ నాయక్, సతీష్‌రెడ్డి, నాగరాజు, తిప్పారెడ్డి ఉన్నారు.

పుట్టపర్తి టౌన్: బ్రాహ్మణపల్లి తండాలో చెందిన ముడావత్ తాలిసేనాయక్(64)ప్రమాదవ శాత్తు గాయపడి మృతి చెందారు.అలాగే గ్రామానికి చెందిన కోటి కుమారుడు పవన్‌కుమార్(24) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గురువారం గ్రామానికి చేరుకుని మృతదేహాలకు నివాళులర్పించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రవినాయక్, నాయకులు లింగాల భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, విజయకుమార్‌నాయక్, రామస్వామి నాయక్, నారాయణ స్వామిరాయక్ తదితరులు పాల్గొన్నారు.

మానవహారానికి మద్దతు పలకండి

బత్తలపల్లి: ఆర్డీటి సంస్థకు అండగా బత్తలపల్లిలో ఈనెల 5న నిర్వహించనున్న మానవహారానికి మద్దతు పలకకాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ముష్టూరు రామకృష్ణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ వద్ద దళిత హక్కుల పోరాట సమితి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీటి సంస్థకు చెందిన ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేయాలన్నారు. దీనిపై ఈ నెల 5వ తేదీన మానవహారం ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలపనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యవాదులు పార్టీలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. దళిత హక్కుల పోరాట సమితి నాయకులు రామాంజనేయులు, గంగాధర్, లక్ష్మీనారాయణ, నాగభూషణ, మాతంగి కాటమయ్య, వీరనారప్ప, సుదర్శనం, పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ఉచిత శిక్షణ

కదిరి అర్బన్: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడామైదానంలో క్రీడా సాధికార సంస్థ, ఎస్ఎస్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ ప్రారంభించినట్లు కరాటే మాస్టర్ షెక్షావలీ గురువారం తెలిపారు. నెల రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 5:45 నుంచి 7–30 గంటల వరకు సాయంకాలం 5:45 నుంచి 7:30 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆడపిల్లల కోసం మహిళా కోచ్‌లు ఉంటారని పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియమాకం

పుట్టపర్తి: పుట్టపర్తి, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు పార్టీ వర్గాలు గురువారం వెల్లడించాయి. వివరాలు..

పుట్టపర్తి నియోజకవర్గం

యువజన విభాగం అధ్యక్షుడిగా బి.నాగార్జునరెడ్డి, మహిళా విభాగం కన్యాకుమారి, రైతు విభాగం ఆవుటాల రమణారెడ్డి,బీసీ సెల్ రామాంజనేయులు,ఎస్సీ సెల్ ఆసాది గంగిశెట్టి ,ఎస్టీ సెల్ రవి నాయక్, మైనార్టీ విభాగం సుభాక్తుల్లా, క్రిస్టియన్ మైనార్టీ విభాగం మృంత్యుంజయ రాజు, విద్యార్థి విభాగం వై భానుప్రకాశ్‌రెడ్డి, పంచాయతీ విభాగం అశోక్ రెడ్డి, మున్సిపల్ విభాగం సాయి గీత, ఆర్‌టీఐ విభాగం శివ శంకర్‌రెడ్డి, వలంటీర్ విభాగం నరేశ్, గ్రీవెన్స్ విభాగం పాముదుర్తి విజయారెడ్డి, వాణిజ్య విభాగం జనార్దన్‌రెడ్డి, వీవర్స్ విభాగం రామాంజనేయులు, వైఎస్సార్‌టీయూసీ పూర్ణానంద, అంగన్‌వాడీ విభాగం రంగమ్మ, లీగల్ సెల్ నాగమల్లీశ్వర్‌రెడ్డి, కల్చరల్ విభాగం రమేశ్, సోషల్ మీడియా విభాగం ఇర్ఫాన్, ఐటీ విభాగం కొండారెడ్డి, దివ్యాంగుల విభాగం రామమోహన్, డాక్టర్స్ విభాగం హనుమంతరెడ్డి, ఇంటలెక్చువల్ విభాగం తాళ్లపల్లి బయారెడ్డి, బూత్ కమిటీ విభాగం హరి ప్రసాద్‌రెడ్డి, పబ్లిక్ రిలేషన్ విభాగం వెంకటరెడ్డిని నియమించారు.

ధర్మవరం నియోజకవర్గం

యూత్ విభాగం అధ్యక్షుడిగా గంగాధర్ నాయుడు, మహిళా విభాగం కె.జయమ్మ, రైతు విభాగం సుధాకర్‌రెడ్డి, బీసీ సెల్ పుల్లయ్య, ఎస్సీ సెల్ నారాయణ స్వామి, ఎస్టీ సెల్ విభాగం రామదాస్ నాయక్, మైనార్టీ విభాగం సాదిక్, విద్యార్థి విభాగం నరేశ్‌రెడ్డి, పంచాయతీ విభాగం వీరనారప్ప,మున్సిపల్ విభాగం వక్కల రమణయ్య, ఆర్‌టీఐ విభాగం మారుతి, వలంటీర్ విభాగం షబ్బీర్, గ్రీవెన్స్ సెల్ విభాగం శివశంకర్, వాణిజ్య విభాగం రామకృష్ణ, వీవర్స్ విభాగం బీవీ రమణ, వైఎస్సార్‌టీయూసీ బాలకృష్ణ, అంగన్ వాడీ విభాగం సరస్వతీ, లీగల్ సెల్ కరీమ్, కల్చరల్ విభాగం యోగానందచారి, సోషల్ మీడియా చిరువర్ధన్‌రెడ్డి, ఐటీ కళ్యాణ్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం అయ్యప్పరెడ్డి, డాక్టర్స్ విభాగం బోయ నారాయణస్వామి, ఇంటలెక్చువల్ విభాగం డాక్టర్ చక్రవర్తి, బూత్ కమిటీ విభాగం శ్రీనివాసరెడ్డి, పబ్లిక్ విభాగం అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి శ్రీనివాసులును నియమించారు.

రాప్తాడు నియోజకవర్గం

యువజన విభాగం అధ్యక్షుడిగా మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, మహిళా విభాగం ఉషారాణి, రైతు విభాగం పెద్దిరెడ్డి, బీసీ సెల్ బోయ రామాంజనేయులు,ఎస్సీ సెల్ ఓబిలేసు,ఎస్టీ సెల్ రమావత్ కృష్ణానాయక్, మైనార్టీ సెల్ విభాగం మహమ్మద్ రఫీ, క్రిస్టియన్ మైనార్టీ విభాగం ప్రకాశ్‌బాబు, విద్యార్థి విభాగం చిరంజీవీ, పంచాయతీ రాజ్ విభాగం లోకనాథ్‌రెడ్డి, ఆర్‌టీఐ విభాగం డి.మాధవరెడ్డి, గ్రీవెన్స్ సెల్ విభాగం నరసింహారెడ్డి, వలంటీర్ విభాగం బొమ్మన చంద్రశేఖర్, వాణిజ్య విభాగం మోడెం ప్రకాశ్, వీవర్స్ విభాగం బాలకృష్ణ, వైఎస్సార్‌టీయూసీ నాగార్జునరెడ్డి, కల్చరల్ విభాగ వెంకటేశ్, సోషల్ మీడియా విభాగం గిరీష్‌రెడ్డి, ఐటీ విభాగం వై.పెద్దిరెడ్డి, దివ్యాంగుల విభాగం బిల్లే పెదయ్య, బూత్ కమిటీ విభాగం బోగాటి చంద్రమోహన్‌రెడ్డి నియమితులయ్యారు.



తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమావేశానికి హాజరైన గాండ్లపెంట మండల ప్రజాప్రతినిధులు, సమన్వయకర్త మక్బూల్

రేపటి నుంచి వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నుంచి ఆర్డీటీ, జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు క్రికెట్‌కోచ్ నజీర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9490860339 సెల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

అమడగూరు: మండలంలో పింఛన్ల పంపిణీని గురువారం ఉపకార్య నిర్వహణ అధికారి వెంకటసుబ్బయ్య పరిశీలించారు. కొట్టువారిపల్లి, తుమ్మల పంచాయతీల్లో పంపిణీని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 1 వ తేదీనే వందశాతం పంపిణీ పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మునెప్ప పాల్గొన్నారు.



గాండ్లపెంట సివిల్ సప్లయీస్ గోదౌన్ వద్ద మే డే వేడుకలో పాల్గొన్న కార్మికులు



కదిరి మున్సిపల్ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు



తనకల్లులో కార్మిక దినోత్సవంలో పాల్గొన్న నాయకులు



ముదిగుబ్బలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

నినదించిన కార్మిక లోకం..

సాక్షిబృందం: పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో గురువారం మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మిక సంఘాలతోపాటు ఉద్యోగ, విద్యార్థి, రైతు, ప్రజా సంఘాల నాయకులు ఆయా ప్రాంతాల్లో ఎర్ర జెండా ఆవిష్కరించారు. ర్యాలీలు చేపట్టి తమ హక్కుల కోసం నినదించారు. పోరాటాల ద్వారానే హక్కులను సాధించవచ్చని కార్మిక సంఘాల నేతలు ఉద్ఘాటించారు. ఈసందర్భంగా మే డే ప్రాధాన్యతను తెలియజేశారు.



పుట్టపర్తిలో సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



కొత్తచెరువులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నేతలు, కార్మికులు



తలుపుల: మే డే కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



పుట్టపర్తి ఆర్టీసీ డిపో ఎదుట అరుణ పతాకం ఆవిష్కరిస్తున్న ఈయూ నాయకులు



తాడిమర్రిలో అరుణ పతాకాన్ని ఎగుర వేస్తున్న కార్మికులు



కదిరిలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, చిత్రంలో ఎమ్మెల్యే కందికుంట



కనగానపల్లిలో నినాదాలు చేస్తున్న కార్మిక, రైతు సంఘాల నాయకులు



చెన్నేకొత్తపల్లిలో కార్మికుల దినోత్సవం నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నేతలు

పాడి విత్తనాలు చల్లడంతో ప్రయోజనాలు

నల్లమాడ: వర్షాలకు ముందు దుక్కిలో పాడి విత్తనాలు చల్లడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని డీఆర్‌సీ ఏడీఏ సనావుల్లా తెలిపారు. మండలంలోని కొండక్రింద తండా వద్ద రైతులు రమేష్‌నాయక్, రమణానాయక్‌కు చెందిన పొలంలో గురువారం ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ 25 రకాల వివిధ పంట గింజలను కలిపి దుక్కిలో చల్లాలన్నారు. తొలకరి వర్షాలకు విత్తనాలు మొలకెత్తడంతో పాటు సూక్ష్మజీవుల సంఖ్య పెరగడం, నేలలో తేమ ఉండటం, నేల ఆరోగ్యంగా ఉండటం వల్ల రైతుకు ఎంతో ప్రయోజనకరమన్నారు. ఏఓ శంకర్‌నాయక్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.